SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 44 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | మంగళవారం 05-05-2026

## అభివృద్ధి సంక్షేమ పథకాలే ఈ విజయానికి కారణం



- బెంగాల్‌లో ఆటవిక పాలన అంతమొందింది
- విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో సంబరాలు
- కేరళలో బీజేపీ ఓట్ షేర్ పెరిగిందన్న సత్యకుమార్
- మతాల మధ్య విద్వేషాలు పెంచి అక్రమ చొరబాటులకి ఓటర్ ఐడి కార్డులు ఇచ్చి బెంగాల్ పేదలకి మట్టి కొట్టిన ఆటవిక పాలన అంతమొందిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

మతాల మధ్య విద్వేషాలు పెంచి అక్రమ చొరబాటులకి ఓటర్ ఐడి కార్డులు ఇచ్చి బెంగాల్ పేదలకి మట్టి కొట్టిన ఆటవిక పాలన అంతమొందిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.బెంగాల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అత్యధిక సీట్లు మిగతా 2లో

## తిరుమల లడ్డూలో జంతుకొవ్వు కలవలేదని సీబీఐ సిట్ తేల్చింది

ఏకసభ్య కమిషన్ ఏకపక్ష కమిషన్‌గా మారిపోయింది
చంద్రబాబుకు అనుకూలంగా దినేష్‌కుమార్ నివేదిక
టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆక్షేపణ
చంద్రబాబు పన్నాగం పన్ని ఎలాగైనా
తమను దోషులుగా నిలబెట్టాలనే ఏకసభ్య కమిషన్
దినేష్ కుమార్ అనే వ్యక్తికి టీటీడీ ఛైర్మన్ పదవి ఇస్తామని చంద్రబాబు హామీ




తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై ఏర్పాటు చేసిన దినేష్‌కుమార్ ఏకసభ్య కమిషన్..ఏకపక్ష కమిషన్‌గా మారిందని వైయస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆక్షేపించారు. చంద్రబాబు చెప్పినట్టుగానే దినేష్‌కుమార్ తన నివేదికను తయారు చేశారని స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. చంద్రబాబు కంటే ముందే ఈ నివేదిక ఎల్లో మీడియాకు చేరిందన్నారు. మమ్మల్ని విచారణకు మిగతా 2లో

- పారిశ్రామిక క్లస్టర్లకు లాజిస్టిక్స్ కనెక్టివిటీ
- రవాణా వ్యయం తగ్గించటమే కీలకమైన అంశం
- ఇండస్ట్రీ- ఇన్ఫ్రా- టూరిజం అంశాలపై ప్రత్యేక దృష్టి
- ఏపీలో ప్రొడెక్టు పర్ఫెక్షన్ క్లస్టర్లపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష
- ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో ఎన్డీఏ అభ్యర్థులు ముందంజలో కొనసాగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు.
- పజలు మరోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వానికి మద్దతు తెలుపుతున్నారని సీఎం పేర్కొన్నారు.
- ఎన్నికల ఫలితాల ట్రెండ్‌ను పరిశీలిస్తే ఎన్డీఏ అభ్యర్థుల ప్రదర్శన స్పష్టంగా కనిపిస్తోందని చెప్పుకొచ్చారు.
- ప్రజల్లో మోదీపై విశ్వాసం తగ్గలేదని, మరింతగా పెరిగిందని అభిప్రాయపడ్డారు.

## మోదీ దార్శనికతపై ప్రజల విశ్వాసం పెరుగుతోంది

గ్లోబల్ బ్రాండ్లుగా స్థానిక ఉత్పత్తులు
'వికసిత భారత్' లక్ష్యానికి మద్దతు..
'సబ్ కా సాథ్' నినాదం అమలు..
ప్రజల ఆకాంక్షల ప్రతిబింబం..



అమరావతి, మే 04: ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో ఎన్డీఏ అభ్యర్థులు ముందంజలో కొనసాగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు మరోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వానికి మద్దతు తెలుపుతున్నారని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల ట్రెండ్‌ను పరిశీలిస్తే ఎన్డీఏ అభ్యర్థుల ప్రదర్శన స్పష్టంగా కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. ప్రజల్లో మోదీపై విశ్వాసం తగ్గలేదని, మరింతగా పెరిగిందని అభిప్రాయపడ్డారు. దేశ అభివృద్ధి దిశగా కేంద్రప్రభుత్వం మిగతా 2లో

## చరిత్రలో శాశ్వత వెన్నుపోటుదారు ఏబీఎన్ రాధాకృష్ణ




- ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణపై ఎన్టీఆర్ సతీమణి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందమూరి లక్ష్మీపార్వతి నిప్పులు చెరిగారు.
- రాధాకృష్ణను ఉద్దేశించి ఆదివారం బహిరంగ లేఖ విడుదల చేశారు.

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రాధాకృష్ణపై ఎన్టీఆర్ సతీమణి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిగతా 2లో

## అద్భుతమైన రాజకీయ అరంగేట్రం... టీవీకే విజయ్‌కు మంత్రి లోకేశ్ అభినందనలు

### 'రాగిజావ' పంపిణీ మరో మూడేళ్లు పొడిగిస్తూ ఎంవోయూ

- ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు సన్నబియ్యంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తోంది.
- మెనూలో మార్పులతో ఎక్కువమంది భోజనం చేస్తున్నారు. భోజనం మరింత రుచి, శుచిగా వడ్డించేలా మంత్రిగా నారా లోకేష్ ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నారు.



ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు సన్నబియ్యంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా మిగతా 2లో

## ద్రవిడ కోటను బద్దలుకొట్టిన విజయ్.. ఆరు దశాబ్దాల చరిత్రకు బ్రేక్

### వారసత్వ రాజకీయాలకు ముగింపు: టీవీకే ధీమా

- తమిళనాడు ఎన్నికల్లో సంచలనం సృష్టిస్తున్న నటుడు విజయ్ పార్టీ
- అధికారానికి చేరువలో తమిళగ వెట్రి కళగం (టీవీకే)
- ఆరు దశాబ్దాల డీఎంకే, ఏఐఏడీఎంకేల పాలనకు ముగింపు సంకేతాలు
- అధికార డీఎంకేకు ఊహించని భారీ పరాజయం
- కొన్ని ప్రాంతాల్లో బలపడిన ఏఐఏడీఎంకే



తమిళనాడు రాజకీయాల్లో ఒక ఊహించని బ్లాక్‌బస్టర్... ఎవరూ అంచనా వేయని ఒక అద్భుతమైన స్క్రిప్ట్ ఆవిష్కృతమైంది. ఆరు దశాబ్దాలకు పైగా ద్రవిడ పార్టీల ఆధిపత్యంలో ఉన్న రాజకీయ చరిత్రను మిగతా 2లో

## వారు ఇంకా తగిన మూల్యం చెల్లించుకోలేదు

- తేడా వస్తే మళ్లీ దాడులు తప్పవని హెచ్చరిక!
- ఇరాన్ 'శాంతి' ప్రతిపాదనలపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు..
- ఇరాన్ పంపిన నూతన ప్రతిపాదనల సారాంశం తనకు అందిందని, అయితే వాటిలోని ఖచ్చితమైన పదజాలం కోసం ఎదురుచూస్తున్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.



ఇరాన్ పంపిన నూతన ప్రతిపాదనల సారాంశం తనకు అందిందని, అయితే వాటిలోని ఖచ్చితమైన పదజాలం కోసం ఎదురుచూస్తున్నానని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు

- దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. శనివారం జరిగిన దాడుల్లో ఏడుగురు చనిపోయారు.
- హెజ్‌బొల్లా, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నా పరస్పర దాడులు ఆగకపోవడం గమనార్హం. మిగతా 2లో



## మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం




- ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలే స్పష్టమైన నిదర్శనమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు.
- 'వికసిత్ భారత్' లక్ష్యంతో దేశం ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు.

ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలే స్పష్టమైన నిదర్శనమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'వికసిత్ భారత్' లక్ష్యంతో దేశం ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, మిగతా 2లో

- ఒక కొత్త అధ్యాయం ప్రారంభం
- తమిళనాడు ఎన్నికల ఫలితాలపై స్పందించిన ఏపీ మాజీ సీఎం జగన్
- నటుడు విజయ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపిన జగన్
- తొలి ఎన్నికల్లోనే అతిపెద్ద పార్టీగా నిలవడం గొప్ప విషయమని ప్రశంస
- బెంగాల్ ఫలితాల నేపథ్యంలో దీదీకి సానుభూతి ప్రకటించిన జగన్
- దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న వేళ ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ స్పందించారు.
- ముఖ్యంగా తమిళనాడులో నటుడు దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) తొలి ఎన్నికల్లోనే సంచలన ప్రదర్శన చేయడంపై ఆయన ప్రశంసలు కురిపించారు.

## విజయ్‌కి అభినందనలు.. దీదీకి సానుభూతి

### నా ప్రియ సోదరుడు విజయ్‌కి అభినందనలు: వైఎస్ జగన్

### ఉపరాష్ట్రపతికి వైఎస్ జగన్ జన్మదిన శుభాకాంక్షలు

దేశవ్యాప్తంగా నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగు తున్న వేళ ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ముఖ్యంగా తమిళనాడులో నటుడు దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) తొలి ఎన్నికల్లోనే సంచలన మిగతా 2లో



## తీరు మార్చుకోకపోతే.. వైసీపీకి గుండు సున్నా ఖాయం



- ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి నారాయణ మరోసారి స్పష్టం చేశారు.
- ఉదయం నెల్లూరు జిల్లాలోని దస్తగిరి నగర్‌లో రూ.1.43 కోట్లతో చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి నారాయణ మరోసారి స్పష్టం చేశారు. ఉదయం నెల్లూరు జిల్లాలోని దస్తగిరి నగర్‌లో రూ.1.43 కోట్లతో చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైన్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. మిగతా 2లో

# పసుపు పంటలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

## వ్యవసాయ విస్తీర్ణాధికారి ఎం. నారాయణ



ఇటీవల కురిసిన వర్షాలకు పసుపు పంటలో పసుపు పంటకు ( Tumeric Crop ) దుంప కుళ్ళు, తాటాకు మచ్చ తెగులు ఆశిస్తోందని వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఎం. నారాయణ (AEO Narayana ) పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని జంగం పార్డి (కే) తదితర గ్రామాల్లో పంటలు సాగు చేసిన వ్యవసాయ క్షేత్రాలను స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. పసుపు పంట ఆకులపై అక్కడక్కడా పెద్ద మచ్చలు ఏర్పడడంతో పాటు ముదురు గోధుమ రంగులోని మచ్చల చుట్టూ పసుపు రంగు వలయం ఏర్పడుతుందన్నారు. రైతులు పసుపు పంటలు సస్యరక్షణ చర్యలను చేపట్టడంతో పాటు ఇటీవల కురిసిన వర్షాల వల్ల పసుపు పంటలో నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించాలని సూచించారు. ఈ తెగుళ్ల నివారణకు మచ్చలు ఉన్న, ఎండిన ఆకులను తొలగించి కాల్చివేయాలని పేర్కొన్నారు. లీటరు నీటిలో ఒక గ్రాము కార్బెండజిం లేదా 2.5 గ్రాముల మాంకోజెట్, 0.5 మి.లీ. సబ్బు నీరు లేదా ఒక గ్రామ్ థయోఫానేట్ మిథైల్ కలిపి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలన్నారు. ఇనుప ధాతు లోపం భూమిలో చౌడు, సున్నం, భాస్వరం ఎక్కువగా, సేంద్రియ పదార్థం తక్కువగా ఉన్న భూముల్లో ఇనుప ధాతులోపం కనిపిస్తుందన్నారు. దీనివల్ల ఆకులు తెల్లగా మారుతాయి. ఆకు పరిమాణం తగ్గి అంచుల కణజాలం దెబ్బతింటుంది. పంట చేతికొచ్చే సమయంలో దుంపలు, కొమ్ములు చిన్నవిగా తయారై నాణ్యత లోపిస్తుందని తెలిపారు. దీని నివారణకు మడిలో మురుగునీరు పోయే సౌకర్యం కల్పించడంతో పాటు లీటరు నీటిలో 5 గ్రాముల ఫెర్రస్ సల్ఫేట్ లేదా 10 గ్రాముల అన్నభేది, ఒక గ్రాము నిమ్మ ఉప్పు కలిపి పైరుపై 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలని సూచించారు. అనంతరం పలు రైతుల సోయా, పత్తి క్షేత్రాలను పరిశీలించి తగు సూచనలు సలహాలను అందజేశారు. ఆయా గ్రామాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఎన్‌రోల్‌మెంట్‌ను ఆన్‌లైన్లో నమోదు చేశారు.

# బాత్‌రూమ్‌లో కూర్చొని రీల్స్ స్క్రోల్ చేస్తున్నారా?..

## వెంటనే ఆపలేదో.. మీ బాడీ షెడ్డుకే!



సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చాక పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఫోన్‌లకే అతుక్కుపోతున్నారు. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునేదాకా.. సోషల్ మీడియా ప్రపంచంలోనే బ్రతికేస్తున్నారు. కొంతమందైతే బాత్‌రూమ్‌లోనూ ఫోన్ చూస్తూ గంటల తరబడి కూర్చుంటున్నారు. కానీ ఇలా ఎక్కువ సమయం బాత్రూమ్‌లో రీల్స్ చూస్తూ ఉడడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. టెక్నాలజీ రోజురోజుకూ పెరుగుతోంది. మన జీవనశైలి కూడా అంతే. స్మార్ట్‌ఫోన్‌లు జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మారాయి. కొంతమందైతే బాత్‌రూమ్‌లోనూ ఫోన్ చూస్తూ గంటల తరబడి కూర్చుంటున్నారు. ఈ అలవాటు చాలా మందికి రోజువారీ దినచర్యగా మారింది. ఇప్పుడు ఈ అలవాటు పెద్ద ప్రభావం చూపకపోయినా.. కాలక్రమేణా, తీవ్రమైన ఆరోగ్య పరిణామాలను కలిగిస్తుంది. ఇది మీ ప్రేగుల ఆరోగ్యాన్ని నాశనం చేయడమే కాకుండా హేమోరాయిడ్ల ప్రమాదాన్ని పెంచుతుంది. టాయిలెట్‌లో మీరు ఫోన్‌ను ఉపయోగించడం వల్ల ఇంకా ఎలాంటి సమస్యలు వస్తాయో చూద్దాం.

ఎయిమ్స్, హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్‌లలో శిక్షణ పొందిన గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సౌరభ్ సేథి ప్రకారం.. టాయిలెట్‌లో కూర్చుని స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగించే వారికి హెమోరాయిడ్స్ వచ్చే అవకాశం 46% ఎక్కువగా ఉన్నట్టు ఆయన తెలిపారు. ఇందుకు ప్రధాన కారణం ఎక్కువసేపు ఒకే స్థితిలో కూర్చోవడమే అంటున్నారు నిపుణులు. అధిక పీడనం వల్ల మలద్వారం, పురీషనాళంలోని సిరల్లో వాపు వస్తుందని.. ఇది మూలవ్యాధికి వచ్చే అవకాశాన్ని పెంచుతుందని ఆయన తెలిపారు. ఆహారం, వయస్సు, బరువు, శారీరక శ్రమ వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత కూడా, టాయిలెట్‌లో కూర్చుని ఫోన్ ఉపయోగించడం వల్ల మూలవ్యాధి ప్రమాదంపై బలమైన ప్రభావం చూపుతుందని పరిశోధకులు చెబుతున్నారు స్మార్ట్‌ఫోన్ వినియోగదారులలో దాదాపు 37 శాతం మంది ఐదు నిమిషాల కంటే ఎక్కువ సమయం టాయిలెట్‌లో గడుపుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఐదు నిమిషాలు అంతగా అనిపించకపోవచ్చు, కానీ ఎక్కువసేపు కూర్చోవడం వల్ల అనేక మన శరీరంలోని అనే భాగాలపై నిరంతరం ఒత్తిడి పడుతుంది. ఇది కాలక్రమేనా అలవాటుగా మారినప్పుడు, అది క్రమంగా పురీషనాళంలోని సిరలను బలహీనపరుస్తుంది. మలవిసర్జన సమయంలో ఒత్తిడికి గురికావడం అనేది మూలవ్యాధికి ఒక సాధారణ కారణమని మనని ఆయన చెబుతున్నారు. అలాగే, ఎక్కువసేపు టాయిలెట్‌లో కూర్చోవడం వల్ల రక్త ప్రసరణ దెబ్బతింటుంది, ముఖ్యంగా కాళ్లలో. డీప్ వెయిన్ థ్రాంబోసిస్ లేదా ఇప్పటికే ఉన్న ప్రసరణ సమస్యలు మరింత తీవ్రమవడానికి ఇది ఒక ప్రధాన అంశం. కాబట్టి మీరు బాత్రూంలో ఎక్కువ సమయం గడుపుతున్నట్టు అయితే వెంటనే ఈ అలవాటును మానుకోండి.

# వాషింగ్ మెషిన్ నుంచి దుర్వాసన వస్తుందా?

## ఖర్చు లేని చిట్కా..



వాషింగ్ మెషిన్ అనేది ఇప్పుడు మన దైనందిన జీవితంలో ఒక భాగం. అయితే, కొన్నిసార్లు అందులో నుంచి వచ్చే దుర్వాసన మన దుస్తులకూ అంటుకుని ఇబ్బంది పెడుతుంది. దీనిని వదిలించుకోవడానికి చాలామంది రసాయన ఆధారిత క్లీనర్లను ఉపయోగిస్తారు. కానీ, మన ఇంట్లో దొరికే కేవలం రెండు సాధారణ వస్తువులతో ఈ సమస్యను సులభంగా పరిష్కరించుకోవచ్చు. అవేంటో చూద్దాం.. నేడు చాలా ఇళ్లలో వాషింగ్ మెషిన్ ఒక ముఖ్యమైన వస్తువుగా మారిపోయింది. ప్రతి వారం 3-4 సార్లు దీనిని ఉపయోగిస్తాం. తరచుగా శుభ్రం చేయకపోతే లేదా వాడే నీరు శుభ్రంగా లేకపోతే దీనిలో దుర్వాసన వస్తుంది. ఆ వాసన దుస్తులకు కూడా అంటుకుంటుంది. ఈ పరిస్థితిని నివారించడానికి వాషింగ్ మెషిన్‌ను శుభ్రం చేయడం అవసరం. దీనికి ఎక్కువ ఖర్చు పెట్టాల్సిన పని లేదు. కొన్ని సులభమైన చిట్కాలతో ఈ సమస్యను పరిష్కరించవచ్చు.

**కావాల్సిన వస్తువులు:** పటిక 1 ముక్క, నిమ్మకాయ తొక్కలు 4, నీరు 2 లీటర్లు.

**తయారీ విధానం:**

ముందుగా, 2 లీటర్ల నీటిని బాగా మరిగించాలి. నీరు మరిగిన తర్వాత, పటికను పొడి చేసి అందులో కలపాలి. నిమ్మకాయ తొక్కలు కూడా అందులో వేయాలి. ఈ మిశ్రమాన్ని 15 నిమిషాల పాటు మరిగించాలి. నీరు సువాసన వస్తున్నప్పుడు స్టవ్ ఆపివేసి, 15 నిమిషాలు మూతపెట్టి అలాగే ఉంచాలి. ఆ తర్వాత, ఆ ద్రావణాన్ని డిటర్జెంట్ పోసే చోట, మిగిలిన దానిని వాషింగ్ మెషిన్ డ్రమ్ లోపల పోయాలి. డ్రమ్‌లో ఎలాంటి దుస్తులు ఉండకూడదు. మెషిన్‌ను 15-20 నిమిషాల పాటు నడిపించాలి. ఆ నీరు డ్రమ్‌లో ఉన్న మురికిని శుభ్రం చేస్తుంది. ఆ నీరు పూర్తిగా బయటకు వెళ్ళిన తర్వాత, మళ్ళీ 15 నిమిషాలు మంచి నీటితో మెషిన్‌ను నడిపించాలి. పూర్తయిన తర్వాత, మెషిన్‌ను ఆపివేసి, డోర్ తెరిచి గాలి తగిలేలా ఉంచాలి. డ్రమ్ ఆరిపోయిన తర్వాత, దుర్వాసన పూర్తిగా పోతుంది.

**ఈ టిప్స్ పాటించండి..**

వాషింగ్ మెషిన్ ఎక్కువ కాలం తాజాగా, శుభ్రంగా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలి. ప్రతి వాష్ తర్వాత మెషిన్ డోర్‌ను కాసేపు తెరిచి ఉంచాలి. దీనివల్ల లోపల తేమ ఆరిపోయి, దుర్వాసన రాకుండా ఉంటుంది.

# పాత్రికేయులు పై వరుస దాడులు

చిత్తూరు,జిల్లాలోఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ హత్య

అనంతపురం,జిల్లాలో,మనం,విలేఖరి పైనదాడి

జరిగిన,నిద్ర మత్తులో,రాష్ట్ర ప్రభుత్వం,

హోంశాఖ,అధికారులు







**ఆమడగూరు మే 4 (సీమకిరణం న్యూస్) :** మండల కేంద్రంలోని జర్నలిస్ట్ దాడి పై నిరసన తెలిపిన పాత్రికేయులు.కార్యక్రమం మనం రిపోర్టర్ జి నరసింహులు మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వాకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు భద్రతకు ప్రత్యేకంగా చట్టాలు అమలు చేయాలని అమడగూరు మండల పోలీస్ పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ తాసిల్దార్ గారికి.విన్నత పత్రం అందజేశారుజర్నలిస్టులకు సంపూర్ణంగా దళిత.సంఘాలు మద్దతిస్తూ మొన్నటి రోజున అనంతపురంలో జరిగిన శ్రీ గీతం కళాశాల నిర్వాహకురాలు మనీషా నాయర్ ఓవరాక్షన్ తీరు అహంకారానికి నిదర్శనంఆమె తీరు పై తీవ్రంగా ఖండించినవిలేకరితో తన కాళ్ళను పట్టించుకోవడం దుర్మార్గపు చర్యవిద్యావంతురాలిగా ఉండి ఇలా వ్యవహరించడం సిగ్గుచేటుప్రెస్ క్లబ్ వద్ద నిరసన తెలుపుతున్న జర్నలిస్టు, ప్రజా సంఘాల నాయకులపై బెదిరింపులతో ఆమె దురుసు ప్రవర్తనఈరోజు మనం దిన పత్రికా విలేకరి లక్ష్మీనారాయణ పై శ్రీ గీతం కళాశాల నిర్వాహకురాలు మనీషా ఠనాయర్ వ్యవహరించిన తీరు పై బి కదిరప్ప జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ విలేకరుల పై, జర్నలిస్టులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి, భావ ప్రకటనా స్వేచ్ఛకు హానికరమని ఆయన అభివర్ణించారు. ఈ మధ్య జర్నలిస్టులపై, విలేకరులపై బెదిరింపు చర్యలు, దాడులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక దళిత సోదరుడైన మనం దినపత్రిక విలేకరి లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యుల మధ్య చిన్న పిల్లలను ఉన్న గమనించకుండా వేలు చూపి బెదిరిస్తూ అహంకారంతో తన కాళ్ళను పట్టించుకుంటున్న గీతం కళాశాల నిర్వాహకురాలు మనీషా నాయర్ వ్యవహరించిన తీరు దారుణం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న దృశ్యం చూస్తే ఆమె వ్యవహరించిన తీరు ఏపాటిదో అర్థం అవుతుంది. ఇలా వ్యవహరించిన వారి పై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, జర్నలిస్టు సంపూర్ణంగా మద్దతిస్తూ ఈ కార్యక్రమంలోజి నరసింహులు కే గంగాధర, పి రవిచంద్ర, డి ఉత్తప్ప రామకృష్ణ శ్రీనివాసులు.సురేష్ పి సుధాకర్ ఇతర ప్రజా సంఘాలు మండల జర్నలిస్టులు తదితరులుపాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారంపై విశ్వాసం పెంపొందించాలి

13 మండలాల్లో ఒక్క ఫిర్యాదు కూడా లేకపోవడం..

గ్రీవెన్స్ వ్యవస్థపై అసంతృప్తి -

అధికారులకు షోకాజ్ నోటీసులు

కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు ముందు కే పి ఐ లు

తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలి

జిల్లా ర్యాంకింగ్ ను మెరుగుపరచండి

ప్రతి సోమవారం గ్రీవెన్స్‌లో

ఆర్డీఓల ప్రత్యక్ష భాగస్వామ్యం

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా





**నంద్యాల ప్రతినిధి మే 04 (సీమకిరణం న్యూస్) :** ప్రజా సంతృప్తి పెంపు, సేవల మెరుగుదల, సమయానుకూల పరిష్కారం లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పునరుద్ఘాటించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆ నమ్మకాన్ని ప్రతి అధికారి ప్రజల్లో కలిగించాల్సిన బాధ్యత ఉందన్నారు. గత వారం 13 మండలాల నుంచి ఒక్క ఫిర్యాదు కూడా రాకపోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై సంబంధిత ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డీఆర్ఓ ను ఆదేశించారు. ఈ నెల 7, 8 తేదీలలో జరిగే కలెక్టర్ల సమావేశాన్ని దృష్టిలో ఉంచుకుని, అన్ని శాఖల అధికారులు తమకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను తక్షణమే పూర్తి చేసి ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఈ పారామీటర్ల ఆధారంగానే జిల్లాకు ర్యాంకింగ్ నిర్ణయించబడుతుందని తెలిపారు.

**గ్రీవెన్స్ వ్యవస్థ బలోపేతానికి కొత్త విధానం**

జిల్లా కేంద్రంలో రోజుకు 300-400 వరకు గ్రీవెన్స్ దరఖాస్తులు వస్తున్నాయని, క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్లే ప్రజలు కలెక్టరేట్‌ను ఆశ్రయిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఇకపై ప్రతి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆర్డీఓలు నేరుగా పాల్గొని తమ డివిజన్‌కు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించాలని ఆదేశించారు. గ్రీవెన్స్ అనంతరం వారితో సమీక్ష నిర్వహించి పరిష్కారాలపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాల్లో గ్రీవెన్స్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ప్రజలు స్థానిక స్థాయిలోనే న్యాయం పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక్క గ్రీవెన్స్ నమోదు కాని మండలాల అధికారులపై చార్జెస్ ఫ్రేమ్ చేయాలని, సంబంధిత అధికారులు ఈ నెల 11 వ తేదీ కలెక్టర్ కార్యాలయంలో వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాను రాష్ట్రంలో మొదటి 10 స్థానాల్లో నిలపాలని లక్ష్యంగా పెట్టుకోవాలని, ఏ విభాగం 14వ ర్యాంక్ కంటే దిగువన ఉంటే తీవ్రంగా పరిగణిస్తామన్నారు. ప్రస్తుతం కొన్ని విభాగాల్లో జిల్లాకు తక్కువ ర్యాంకులు రావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

**ఆన్‌లైన్ సేవలు - పెండింగ్ పనులపై దృష్టి**

వివిధ శాఖలకు సంబంధించిన ఆన్‌లైన్ ఎంట్రీలు సమయానికి చేయకపోవడం వల్లే ర్యాంకులు పడిపోతున్నాయని పేర్కొన్నారు. లేబర్, ఫిషరీస్, ఇండస్ట్రీస్ వంటి శాఖల పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని సూచించారు. సమావేశాలకు సమర్పించే నివేదికలు సంక్షిప్తంగా, స్పష్టంగా ఉండాలని, పథకం లక్ష్యాలు మరియు సాధించిన ఫలితాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ నివేదికలను సమయానికి సమర్పించాలని ఆదేశించారు.

**బెస్ట్ ప్రాక్టీసెస్ - వినూత్నతకు ప్రాధాన్యం**

జిల్లాలో వినూత్న పద్ధతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. భూగర్భ జలాల పునరుద్ధరణ, డానిష్ ఫైబర్ రోడ్ల నిర్మాణం, తక్కువ ఖర్చుతో వ్యవసాయంలో నైలాన్ స్ట్రిప్స్ వినియోగం వంటి ఉత్తమ పద్ధతులను ఇతర ప్రాంతాల్లో కూడా అమలు చేయాలని సూచించారు.ఎన్టీఆర్ హౌసింగ్‌కు సంబంధించిన నిధులు, పీజీఆర్ఎస్ ఫిర్యాదులు, ఆన్‌లైన్ డేటా ఎంట్రీలు వంటి పెండింగ్ అంశాలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పనితీరును మెరుగుపరచాలని సూచించారు. ఏ విభాగంలోనూ జిల్లా పేరు తక్కువ పనితీరుతో ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# మే నెలంతా విద్యార్థులకు స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంపులు

8 నుంచి 16 ఏళ్ల విద్యార్థులకు ప్రత్యేక క్రీడా శిక్షణ

జిల్లాలోని పలు కేంద్రాల్లో విభిన్న క్రీడల్లో కోచింగ్

శిక్షణకు హాజరయ్యే వారికి డైట్, స్నాక్స్ సదుపాయం

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**నంద్యాల ప్రతినిధి మే 4 (సీమకిరణం న్యూస్) :** జిల్లాలోని విద్యార్థులలో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు సమ్మర్ కోచింగ్ క్యాంపులు--2026 నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో సమ్మర్ కోచింగ్ క్యాంప్ పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 8 నుంచి 16 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈ శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమలోని ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని నంద్యాల స్పోర్ట్స్ కాంప్లెక్స్, రామకృష్ణ డిగ్రీ కళాశాల, టెక్కి మున్సిపల్ హైస్కూల్‌తో పాటు అన్ని మండల కేంద్రాల్లో వాలీబాల్, కబడ్డీ, ఫుట్‌బాల్, బాక్సింగ్, ఖో-ఖో, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ వంటి క్రీడలలో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు కోచింగ్ నిర్వహిస్తారని చెప్పారు. శిక్షణకు హాజరయ్యే విద్యార్థులకు చిక్కీ, స్నాక్స్, ఎనర్జీ డ్రింక్స్ అందించబడతాయని, ప్రతి క్రీడాకారుడికి డైట్ ఛార్జీలుగా రోజుకు రూ.10 ఇవ్వబడుతుందని తెలిపారు. కోచింగ్ సెంటర్ల నిర్వహణకు ప్రభుత్వం ప్రతి కేంద్రానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నిధులను క్రీడా సామగ్రి కొనుగోలు, కోచ్‌ల గౌరవ వేతనాలు మరియు ఇతర ఖర్చులకు వినియోగించాల్సిందిగా సూచించారు. శిక్షణకు హాజరయ్యే విద్యార్థుల వివరాలు, వారి తల్లిదండ్రుల ఫోన్ నంబర్లను సక్రమంగా సేకరించి =+ూకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ మరియు హాస్టల్ వార్డెన్లతో సమన్వయం చేసుకుని ఎక్కువ మంది విద్యార్థులు ఈ శిబిరాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు నాణ్యమైన శిక్షణ అందేలా కోచ్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమం చివరలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ పోస్టర్‌ను విడుదల చేశారు.

# వేపచెట్టును రక్షించండి! పర్యావరణాన్ని కాపాడండి !

"వేప చెట్టు నీడలో దేవతల శ్వాస

ఆరోగ్యానికి అండగా ప్రకృతి సంపద

అమ్మవారి ఆశీస్సుల ఆలయం

మన సంస్కృతికి నిలువెత్తు సంతకం...."



**మే 4 (సీమకిరణం న్యూస్) :** హిందూమతంలో యాప చెట్టు ఎంతో పవిత్రమైనది. ఔషధ గుణాలతో పాటు ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన చెట్టు దీనిని ఆరోగ్య చెట్టుగా కూడా పిలుస్తారు.

**వేపచెట్టు విశిష్ట**

దేవతల నివాసంగా వేప చెట్టు ను భావిస్తారు. అమ్మవారుదుర్గాదేవి వేప చెట్టు మీద నివసిస్తారని హిందువుల విశ్వాసం. ఈ కారణం చేతనే వేపాకులతో పూజలు చేస్తారు.

**పవిత్రతకు గుర్తు**

ఇంటిముందు వేపాకులు కట్టడం శుభప్రదం ఇది చెడు శక్తులను దూరం చేస్తుందని ప్రజల విశ్వాసం.

**ఉగాది ప్రత్యేకం**

ఉగాది రోజున వేప పూలు బెల్లం కలిపిన పచ్చడి తినడం ఆనవాయితీగా జరిగే ప్రక్రియ. ఇది జీవితంలో అన్ని రుచులను స్వీకరించాలి అనే సందేశం అందిస్తుంది.

**ఔషధ గుణాలు**

వేపాకులు యాప చెట్టు తొక్క వేప గింజలు అన్నీ ఔషధ గుణాలు కలిగి ఎంతో ఉపయోగపడతాయి. ఆయుర్వేదంలో ఇది ముఖ్యమైన ఔషధ వృక్షం

**శుద్ధి మరియు రక్షణ**

వేప ఆకులతో ధూపం వేయడం ద్వారా వాతావరణ శు ద్ధవుతుందని ప్రజల నమ్మకం వైరస్ లు క్రిములను

తగ్గించే గుణాలు వేపకున్నాయని అంటారు.

**గ్రామదేవతల పూజల్లో ప్రాధాన్యం**

గ్రామాల్లో జరిగే జాతరలల్లో పూజల్లో వేపాకులు తప్పనిసరిగా ఉపయోగిస్తారు. వేప చెట్టు ఆరోగ్యానికి అక్షయపాత్ర, వేప నీడలో జీవితం వ్యాధులకు వీడ్కోలు. వేప ఉంటే వైద్యుడు అవసరం తక్కువ. ప్రకృతి ప్రసాదించిన వేప చెట్టు మనకు రక్ష. ఇంటిముందు వేపచెట్టు ప్రతి కుటుంబానికి ఆరోగ్య దీపం. వేప చెట్టు మన బలం ఆరోగ్యమే మన ధనం. వ్యాపా చెట్టు నీడ మందిరం ఆరోగ్యమే అందరిదీ.యాప చెట్టులో అమ్మవారి శక్తి ఉందని హిందువుల విశ్వాసం పూజల్లో వేప ఆకులను వినియోగిస్తారు హోమాలు యాగాలు పూజల్లో వేపాకులు వేప కర్రలు ఉపయోగిస్తారు ఇది పవిత్రతకు ప్రతీక.జీవన సందేశం. వ్యాపరిచి చేదు అయినా ఆరోగ్యానికి మేలు. గ్రామదేవతల పూజల్లో వేపాకులు తప్పనిసరిగా ఉపయోగిస్తారు వ్యాపాకులో దైవ శక్తి వేపతోరణం శుభాలకు ఆహ్వానం వేపనీలలో ఆధ్యాత్మిక ఆనందం వేపచెట్టు పూజ మనసుకు శాంతి.

**ఇంత పవిత్రత కలిగిన చెట్టుకు తెగులు**

ఇంత పవిత్రత కలిగిన ప్రత్యేకత కలిగిన వేప చెట్టు ఇటీవల కాలంలో ఏమైందో తెలియదు నెమ్మది నెమ్మదిగా ఎండిపోతున్నాయి కొమ్మలు ఎర్రబడిపోయి చివరకు చెట్టు మొత్తం మాడిపోతుంది. ఎన్ని రోజులు ఆలస్యమైతే అంత మూల్యం చెల్లించుకోక తప్పదు అయినా అధికారుల స్పందన కనిపించడం లేదు. వేపకు డ్రై బ్యాక్స్ వ్యాధి సోకినట్లుగా నిపుణులు చెప్తున్నారు ఇది చెట్టును సర్వనాశనం చేస్తుంది.

**వేప చెట్టు కు రోగం ఏమిటి?**

వేప చెట్టు ప్రకృతి మనిషికి ప్రసాదించిన గొప్ప వరం. వేప చెట్టులోని చిగురు ఆకులు బెరడు వంటి అన్ని ఉపయోగపడే ఔషధ గుణాలు కలిగి ఉన్నాయి. చెట్టు గాలి కూడా మానవాళికి ఎంతో ఉపయోగపడుతుంది. అందుకే గతంలో ప్రతి ఇంటి ముందు యాప చెట్టు ఉండేది గ్రామాల్లో అయితే తప్పనిసరిగా ఇంటి ఆవరణలో వేప చెట్టు ఉండేది. క్రిమిసంహారిణిగా భావించేవారు నేడు అదే చెట్టు ను క్రిమి చంపే స్తోంది. ఎంత విచిత్రం? చెట్టు పైనుండి వ్యాధి ప్రారంభమై కిందకు పాకుతుంది. చిన్న వేపచెట్టు నుండి చాలా సంవత్సరాలు వయసు కలిగిన వేప చెట్లు వరకు ఈ వ్యాధి వల్ల మరణిస్తున్నాయి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాలసీమ జిల్లాలో చాలా వరకు చెట్లు ఎండిపోయి ఈ వ్యాధి బారిన పడ్డాయి మొన్నటి వరకు పచ్చగా వెలుగుతున్న వేప చెట్టు నేడు చీకటిలా ఎండిపోయిన చెట్లు నిశ్శబ్దంగా కన్నీళ్లు పెడుతున్నాయి. తనను ఎవరు పట్టించుకోవడంలేదని నిరాశతో..వెంటనే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని వేప చెట్టుకు సోకిన ఈ తెగుళ్ల నుండి రక్షించాలని వేప చెట్ల యజమానులు కోరుతున్నారు. లేకపోతే కొంతకాలానికి వేపచెట్టు కనుమరుగయ్యే ప్రమాదం ఉంది.

**వే.ప చెట్టును రక్షించండి !**

కొంతకాలానికి వేపచెట్టు ఒక జ్ఞాపకంగా మిగులుతుంది కాలానికి తెలియకుండా. పాతబడిన ఇంటి ముందు అమ్మలా వేప చెట్టు గతంలో స్వాగతం పలికేది. నేడు అనాథాశ్రమంలో అమ్మలా తెగులు సోకి ఎండిపోయి కంటతడి పెడుతోంది చిగురును ఖాళీ చేసుకుని నగ్నంగా... నడక కవి, అక్షర ప్రవీణ నల్లా నరసింహమూర్తి సీనియర్ తెలుగు లెక్చరర్ శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు

## కష్టం కాలంలో గుడ్‌న్యూస్.. వాటిపై సుంకం తగ్గింపు? ధరలు తగ్గే ఛాన్స్



పశ్చిమ ఆసియా ఉద్రిక్తతల నేపథ్యంలో వంటగ్యాస్ సరఫరా ఆందోళనలను తగ్గించడానికి కేంద్రం కీలక చర్యలు చేపట్టింది. ఇండక్షన్ కుక్‌టాప్‌ల ధరలను తగ్గించేందుకు కస్టమ్స్ సుంకం, జీఎస్‌టీని (18 శాతం నుండి 5 శాతానికి) తగ్గించే యోచనలో ఉంది. ఇది వాటిని ప్రజలకు అందుబాటులోకి తెస్తుంది. పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి గుండా చమురు, గ్యాస్ రవాణాపై ఏర్పడిన అంతరాయాలు, భారత్‌లో వంటగ్యాస్ సరఫరాపై ఆందోళనలు పెంచుతున్నాయి. ఈ పరిస్థితుల్లో గ్యాస్‌పై ఆధారాన్ని తగ్గిస్తూ, ఇండక్షన్ కుక్‌టాప్‌ల వినియోగం పెరుగుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది. ఇండక్షన్ కుక్‌టాప్‌ల ధరలను తగ్గించి సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి, వాటి కీలక విడిభాగాలపై కస్టమ్స్ సుంకాన్ని తగ్గించే యోచనలో కేంద్రం ఉంది. అదే సమయంలో ప్రస్తుతం 18 శాతంగా ఉన్న జీఎస్‌టీని 5 శాతానికి తగ్గించాలని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సిఫార్సు చేసింది. ఇది అమల్లోకి వస్తే మార్కెట్లో ఈ ఉత్పత్తుల ధరలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. డిమాండ్ పెరుగుదల కారణంగా ఏర్పడిన సరఫరా సవాళ్లను ఎదుర్కొనేందుకు, పరిశ్రమల ప్రోత్సాహక, అంతర్గత వాణిజ్య విభాగం (ఞూ××ు) నేతృత్వంలో వివిధ మంత్రిత్వ శాఖలు, పరిశ్రమ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాయి. ఈ సమావేశాల్లో సరఫరా గొలుసు సమస్యలు, ధరల స్థిరీకరణపై చర్చలు జరిగాయి. ఇదే సమయంలో కొన్ని విద్యుత్ ఉపకరణాలపై తప్పనిసరి నాణ్యత నియంత్రణ ఉత్తర్వు (఑జూ) అమలును 2026 అక్టోబర్ వరకు ఆరు నెలలు వాయిదా వేయడం ద్వారా తయారీదారులకు ఊరటనిచ్చారు. అలాగే, ఇంధన సామర్థ్య ప్రమాణాల గడువులను కూడా పొడిగించారు. ఇంధన సరఫరాలో అంతరాయం లేకుండా చూసేందుకు, పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ (ౠజూూ) పలు కీలక చర్యలు చేపట్టింది. మార్చి 25 నుంచి ఏప్రిల్ 21 వరకు వచ్చిన 467 దరఖాస్తుల్లో 157కు తుది లైసెన్సులు మంజూరు చేయగా, 38 కొత్త జచీ+/జదీ+ స్టేషన్లకు ముందస్తు అనుమతులు ఇచ్చారు. అదనంగా, బయోగ్యాస్ నిల్వ, నింపే ప్లాంట్లకు అనుమతులు వేగవంతం చేశారు. ఇంధన లభ్యతను మెరుగుపర్చేందుకు ాచీ+ సరఫరాను వికేంద్రీకరించే చర్యలు, క్రయోజెనిక్ సిలిండర్ల వినియోగానికి మార్గదర్శకాలు, ్రూ+ ప్లాంట్లలో రాత్రి కార్యకలాపాలకు అనుమతులు వంటి చర్యలు అమలు చేస్తున్నారు. ఇవి సరఫరా సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడతాయి.

## పేటీఎంకు బిగ్ షాక్..! లైసెన్స్ రద్దు కారణాలు ఇవే!




పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌కు ఆర్‌బిఐ భారీ ఎదురుదెబ్బ తగిలించింది. బ్యాంకింగ్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆర్‌బిఐ కఠిన ఆంక్షలు విధించింది. ఇది బ్యాంక్ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. డిజిటల్ చెల్లింపులు, లక్షలాది కస్టమర్ల నిధుల భద్రత, బ్యాంక్ భవిష్యత్తుపై తీవ్ర అనిశ్చితి నెలకొంది. డిజిటల్ పేమెంట్స్ రంగంలో ప్రముఖ సంస్థగా ఎదిగిన పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. =దీ× తీసుకున్న తాజా నిర్ణయాలతో ఆ బ్యాంక్ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడింది. బ్యాంకింగ్ నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన ఆర్‌బిఐ, పేమెంట్స్ బ్యాంక్ కార్యకలాపాలపై కఠిన ఆంక్షలు విధించింది. సెంట్రల్ బ్యాంక్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. ఆ బ్యాంక్ నిర్వహణ, ఆపరేషన్లు ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా లేవని తేలింది. అలాగే పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్‌కు సంబంధించిన కీలక షరతులను పాటించడంలో విఫలమైందని ఆర్‌బిఐ పేర్కొంది. ఈ నేపథ్యంలో కొత్త కస్టమర్లను చేర్చుకోవడంపై ఇప్పటికే అమల్లో ఉన్న నిషేధాన్ని కొనసాగిస్తూ, మరిన్ని పరిమితులు విధించారు. ఇప్పటికే గతంలో కూడా ఆర్‌బిఐ ఈ బ్యాంక్‌పై పలు చర్యలు తీసుకుంది. ముఖ్యంగా 2022 మార్చి 11 నుంచి కొత్త కస్టమర్లను చేర్చుకోవడాన్ని నిలిపివేయడం, అలాగే ఖాతాల్లో డిపాజిట్లు, వాలెట్ టాప్-అప్‌లు వంటి సేవలపై పరిమితులు విధించడం జరిగింది. తాజా నిర్ణయాలతో ఈ ఆంక్షలు మరింత కఠినమయ్యాయి. ఈ పరిణామాలతో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. ముఖ్యంగా ఈ బ్యాంక్ సేవలను వినియోగిస్తున్న లక్షలాది కస్టమర్లపై దీని ప్రభావం పడే అవకాశం ఉంది. అయితే వినియోగదారుల నిధుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఆర్‌బిఐ తగిన చర్యలు తీసుకుంటుందని నిపుణులు భావిస్తున్నారు.

## గుడ్‌న్యూస్ ట్రాఫిక్ కష్టాలకు చెక్.. ఎగిరే కార్లు వచ్చేస్తున్నాయి డెలివరీ డేట్ ఫిక్స్!



సాంకేతిక పరిజ్ఞానం శరవేగంగా దూసుకుపోతోంది. ఒకప్పుడు వెండితెరపై సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో చూసి ఆశ్చర్యపోయిన అద్భుతాలు ఇప్పుడు మన కళ్లముందే వాస్తవరూపం దాలుస్తున్నాయి. ఈ సాంకేతిక విప్లవంలో చైనాకు చెందిన ఎలక్ట్రిక్ వాహన దిగ్గజం ఎక్స్‌పెంగ్ సంచలనం సృష్టిస్తోంది. 2027 నాటికి రవాణా రోబోటిక్స్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా ఈ సంస్థ అడుగులు వేస్తోంది. సాంకేతిక పరిజ్ఞానం శరవేగంగా దూసుకుపోతోంది. ఒకప్పుడు వెండితెరపై సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో చూసి ఆశ్చర్యపోయిన అద్భుతాలు ఇప్పుడు మన కళ్లముందే వాస్తవరూపం దాలుస్తున్నాయి. ఈ సాంకేతిక విప్లవంలో చైనాకు చెందిన ఎలక్ట్రిక్ వాహన దిగ్గజం ఎక్స్‌పెంగ్ సంచలనం సృష్టిస్తోంది. 2027 నాటికి రవాణా రోబోటిక్స్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా ఈ సంస్థ అడుగులు వేస్తోంది. భవిష్యత్తులో కార్లు కేవలం రోడ్లపైనే కాదు, ఆకాశంలోనూ విహరించనున్నాయి. ఎక్స్‌పెంగ్ అభివృద్ధి చేస్తున్న ఫ్లయింగ్ కార్లు సాధారణ వాహనాల్లాగే రోడ్డుపై ప్రయాణిస్తాయి. అవసరమైనప్పుడు రెక్కలు విప్పుకుని గాలిలోకి ఎగురుతాయి. దీంతో ప్రధాన నగరాల్లో గంటల తరబడి వేచి చూడాల్సిన ట్రాఫిక్ జామ్‌ల నుండి ప్రయాణికులకు విముక్తి లభిస్తుంది. 2027 నాటికి వీటిని భారీ స్థాయిలో ఉత్పత్తి చేయాలని కంపెనీ ప్రణాళిక సిద్ధం చేసింది. భద్రతా నిబంధనలు, ప్రభుత్వ అనుమతుల ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, ఈ వినూత్న వాహనాల కోసం ఇప్పటికే భారీగా బుకింగ్‌లు వస్తుండటం విశేషం. రవాణా రంగమే కాకుండా, కృత్రిమ మేధస్సు ఆధారిత హ్యూమనాయిడ్ రోబోట్ల తయారీలోనూ ఎక్స్‌పెంగ్ వేగంగా పనిచేస్తోంది. ఈ రోబోట్లు మనుషులలాగే నడవగలవు, వస్తువులను పట్టుకోగలవు. సంభాషించగలవు. తొలుత వీటిని కార్యాలయాలు, షాపింగ్ మాల్స్, కస్టమర్ సర్వీస్ కేంద్రాల్లో రిసెప్షనిస్టులుగా నియమించనున్నారు. 2026 చివరి నాటికి వీటి ఉత్పత్తిని ప్రారంభించి, రాబోయే రోజుల్లో ఇంటి పనులకు కూడా సహాయపడేలా వీటిని అభివృద్ధి చేయనున్నారు. చివరగా, ఎక్స్‌పెంగ్ దృష్టి డ్రైవర్ లేని వాహనాలపై (Autonomous Vehicles) ఉంది. ఇవి పూర్తిగా సాఫ్ట్‌వేర్ నియంత్రణలో పనిచేస్తూ, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తాయి. ఇది రవాణా ఖర్చులను తగ్గించడమే కాకుండా, మానవ తప్పిదాల వల్ల జరిగే ప్రమాదాలను కూడా అరికడుతుందని భావిస్తున్నారు. సాంకేతికత మానవ జీవితాన్ని ఎంతగా ప్రభావితం చేస్తుందో చెప్పడానికి ఎక్స్‌పెంగ్ చేస్తున్న ఈ ప్రయోగాలు నిదర్శనం. మరో మూడేళ్లలో మనం రోడ్లపై నడిచే కార్ల కంటే ఆకాశంలో ఎగిరే కార్లను, దుకాణాల్లో మనుషుల కంటే రోబోట్లను ఎక్కువగా చూసే అవకాశం ఉంది. సైన్స్ ఫిక్షన్ ఇప్పుడు మన నిజ జీవితం కాబోతోంది..!

# తులం బంగారం రూ.2 లక్షలు..! సంచలనం రేపుతోన్న బాబా వంగా జోస్యం..









తులం బంగారం ఈ ఏడాదిలో రూ.2 లక్షలకు చేరుకుంటుందా..? అంటే బ్లబా వంగా జోస్యం అవుననే అంటోంది. 2026లో బంగారం ధర ఎంత పెరుగుతుందనే దానిపై ఆమె జ్యోతిష్యం సంచలనంగా మారింది. ఈ ఏడాది ధరలు భారీగా పెరిగే అవకాశముందని ఆమె తన జోస్యంలో తెలిపారు. ఇక 2026లో బ్యాంకింగ్ వ్యవస్థ కుప్పకూలుతుందని బాబా వంగా తన జోస్యం చెప్పారు. దీని కారణంగా బంగారం వైపు పెట్టుబడులు పెరుగుతాయని, తద్వారా వీటి రేట్లు పెరుగుతాయని అంచనా వేశారు. దీంతో ఆమె చెప్పిన జోస్యం నిజమయ్యే రోజు త్వరలోనే ఉందని అంటున్నారు. కాగా ప్రస్తుతం గోల్డ్ రేట్లు స్థిరంగా కొనసాగుతున్నాయి.

ఇక 2026లో బ్యాంకింగ్ వ్యవస్థ కుప్పకూలుతుందని బాబా వంగా తన జోస్యం చెప్పారు. దీని కారణంగా బంగారం వైపు పెట్టుబడులు పెరుగుతాయని, తద్వారా వీటి రేట్లు పెరుగుతాయని అంచనా వేశారు. దీంతో ఆమె చెప్పిన జోస్యం నిజమయ్యే రోజు త్వరలోనే ఉందని అంటున్నారు. కాగా ప్రస్తుతం గోల్డ్ రేట్లు స్థిరంగా కొనసాగుతున్నాయి.

1 / 5

ప్రపంచంలో ఎక్కడైనా యుద్ధాలు జరిగినా, ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా బంగారం వైపు పెట్టుబడులు పెరుగుతాయి. దీని వల్ల ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లను పక్కన పెట్టి గోల్డ్, సిల్వర్‌పై పెట్టుబడులు మళ్లిస్తారు. దీని వల్ల రేట్లు పెరుగుతూ ఉంటాయి. ఇక ప్రస్తుతం అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరిగాయి. ఇవి నేరుగా బంగారం ధరలపై ప్రభావితం చూపిస్తున్నాయి. ఇప్పట్లో ఈ ధరలు తగ్గేలా కనిపించడం లేదు.

ప్రపంచంలో ఎక్కడైనా యుద్ధాలు జరిగినా, ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా బంగారం వైపు పెట్టుబడులు పెరుగుతాయి. దీని వల్ల ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లను పక్కన పెట్టి గోల్డ్, సిల్వర్‌పై పెట్టుబడులు మళ్లిస్తారు. దీని వల్ల రేట్లు పెరుగుతూ ఉంటాయి. ఇక ప్రస్తుతం అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరిగాయి. ఇవి నేరుగా బంగారం ధరలపై ప్రభావితం చూపిస్తున్నాయి. ఇప్పట్లో ఈ ధరలు తగ్గేలా కనిపించడం లేదు.

2 / 5

2026కి సంబంధించి బంగారం ధరలపై బాబా వంగా అంచనాలు ఇప్పుడు షాకింగ్‌గా మారాయి. బంగారం ధరలు 25 నుంచి 40 శాతం వరకు పెరుగుతాయని ఆమె జోస్యం చెప్పారు. దీంతో ప్రస్తుతం రూ.1.55 లక్షల వద్ద తులం బంగారం ట్రేడవుతోండగా.. ఈ ఏడాది యుద్ధ పరిస్థితుల వల్ల రూ.2 లక్షలకు చేరుకునే అవకాశం లేకపోలేదని అభిప్రాయపడుతున్నారు. ఇదే జరిగితే బంగారం కొనుగోలు చేయడం సామాన్యులకు కష్టంగా మారుతుంది.

2026కి సంబంధించి బంగారం ధరలపై బాబా వంగా అంచనాలు ఇప్పుడు షాకింగ్‌గా మారాయి. బంగారం ధరలు 25 నుంచి 40 శాతం వరకు పెరుగుతాయని ఆమె జోస్యం చెప్పారు. దీంతో ప్రస్తుతం రూ.1.55 లక్షల వద్ద తులం బంగారం ట్రేడవుతోండగా.. ఈ ఏడాది యుద్ధ పరిస్థితుల వల్ల రూ.2 లక్షలకు చేరుకునే అవకాశం లేకపోలేదని అభిప్రాయపడుతున్నారు. ఇదే జరిగితే బంగారం కొనుగోలు చేయడం సామాన్యులకు కష్టంగా మారుతుంది.

3 / 5

2026లో తులం బంగారం రూ.2 లక్షలకు చేరుకోవచ్చని బాగా వంగా అంచనా వేశారు. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో దేశాల మధ్య ఉద్రిక్తతలు, యుద్ధ మేఘాల క్రమంలో ఆమె జోస్యం నిజమవుతుందని చాలామంది భావిస్తున్నారు. ఇక అన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులు కూడా బంగారం, వెండిని నిల్వ చేసుకుంటున్నాయి. ఇక వీటిల్లో పెట్టుబడి పెట్టేవారు కూడా పెరిగిపోతున్నారు. దీంతో డిమాండ్ కారణంగా ధరలు పెరగవచ్చని విశ్లేషిస్తున్నారు.

2026లో తులం బంగారం రూ.2 లక్షలకు చేరుకోవచ్చని బాగా వంగా అంచనా వేశారు. ప్రస్తుతం అంతర్జాతీయ స్థాయిలో దేశాల మధ్య ఉద్రిక్తతలు, యుద్ధ మేఘాల క్రమంలో ఆమె జోస్యం నిజమవుతుందని చాలామంది భావిస్తున్నారు. ఇక అన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులు కూడా బంగారం, వెండిని నిల్వ చేసుకుంటున్నాయి. ఇక వీటిల్లో పెట్టుబడి పెట్టేవారు కూడా పెరిగిపోతున్నారు. దీంతో డిమాండ్ కారణంగా ధరలు పెరగవచ్చని విశ్లేషిస్తున్నారు.

4 / 5

ప్రస్తుతం బంగారం, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. గత రెండేళ్ల నుంచి బంగారం ధరల్లో భారీగా పెరుగుదల కనిపిస్తోంది. భవిష్యత్తులో ధరలు ఎలా ఉంటాయనే చర్చ నడుస్తోంది. ధరలు తగ్గుతాయని కొంతమంది చెబుతుండగా.. రికార్డు స్థాయిలో పెరుగుతాయని మరికొందరు చెబుతున్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖ జ్యోతిష్యురాలు బాగా వంగా బంగారం, వెండి ధరలపై చెప్పిన అంచనాలు సంచలనంగా మారాయి.

ప్రస్తుతం బంగారం, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. రెండేళ్ల నుంచి బంగారం ధరల్లో భారీగా పెరుగుదల కనిపిస్తోంది. భవిష్యత్తులో ధరలు ఎలా ఉంటాయనే చర్చ నడుస్తోంది. ధరలు తగ్గుతాయని కొంతమంది చెబుతుండగా.. రికార్డు స్థాయిలో పెరుగుతాయని మరికొందరు చెబుతున్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖ జ్యోతిష్యురాలు బాగా వంగా బంగారం, వెండి ధరలపై చెప్పిన అంచనాలు సంచలనంగా మారాయి.

## రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్ వేసవి రద్దీ కోసం 18,262 ప్రత్యేక రైళ్లు!

పశ్చిమ రైల్వే పరిధిలోని ఉధ్నా స్టేషన్ వంటి రద్దీ ప్రాంతాల్లో ఇప్పటికే ఆర్‌పీఎఫ్ సిబ్బంది సహాయంతో ప్రయాణికులు క్రమశిక్షణతో రైలు ఎక్కేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రయాణికులు సురక్షితంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ గమ్యస్థానాలకు చేరుకోవడమే లక్ష్యంగా భారతీయ రైల్వే.. వేసవి కాలంలో ప్రయాణికుల రద్దీని తగ్గించడానికి, సురక్షితమైన ప్రయాణాన్ని అందించడానికి భారతీయ రైల్వే భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో 18,262 ప్రత్యేక రైలు సర్వీసులను (ఽతీఱజూం) నడపనున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఈ ప్రణాళికను ఆమోదించారు. ఈ మేరకు రైల్వే శాఖ తన అధికారిక 'శ' (గతంలో ట్విట్టర్) ఖాతాలో వివరాలను వెల్లడించింది.

**ఏప్రిల్ 15 నుంచి జూలై 15 వరకు..**

వేసవి సెలవుల దృష్ట్యా ఏప్రిల్ 15 నుండి జూలై 15, 2026 వరకు ప్రయాణికుల రద్దీ అత్యధికంగా ఉంటుంది. ముఖ్యంగా సొంత ఊర్లకు వెళ్లే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో, ఈ కాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ ప్రత్యేక వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇప్పటికే 11,878 రైలు ట్రిప్పులను నోటిఫై చేయగా, మిగిలిన వాటిని విడతల వారీగా అందుబాటులోకి తీసుకురానున్నారు. రైలు బోగీల లభ్యతను పెంచడం, షెడ్యూలింగ్‌ను మెరుగుపరచడం ద్వారా రద్దీని నియంత్రించనున్నారు.

**ప్రధాన నగరాలపై ప్రత్యేక దృష్టి**

ఎక్కువ రద్దీ ఉండే న్యూఢిల్లీ, ముంబై (CSMT, LTT, పూణే), సూరత్, అహ్మదాబాద్, బెంగళూరు వంటి ప్రధాన స్టేషన్లలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.




రియల్ టైమ్ క్రౌడ్ మేనేజ్‌మెంట్: స్టేషన్లలో జనాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం.

గ్రౌండ్ సపోర్ట్: ప్రయాణికులకు సహాయం చేయడానికి అదనపు సిబ్బందిని కేటాయించడం.

ఆర్పీఎఫ్ (RPF) నిఘా: రైళ్లు ఎక్కేటప్పుడు తొక్కిసలాట జరగకుండా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది క్రమ పద్ధతిలో ప్రయాణికులను గైడ్ చేస్తారు.

సురక్షిత ప్రయాణమే లక్ష్యం

పశ్చిమ రైల్వే పరిధిలోని ఉధ్నా స్టేషన్ వంటి రద్దీ ప్రాంతాల్లో ఇప్పటికే ఆర్‌పీఎఫ్ సిబ్బంది సహాయంతో ప్రయాణికులు క్రమశిక్షణతో రైలు ఎక్కేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రయాణికులు సురక్షితంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ గమ్యస్థానాలకు చేరుకోవడమే లక్ష్యంగా భారతీయ రైల్వే ఈ భారీ కసరత్తు చేస్తోంది. అందుకే ఈ వేసవిలో ప్రయాణాలను ప్లాన్ చేసుకునే వారు రైల్వే అధికారిక వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా ఈ స్పెషల్ రైళ్ల వివరాలను తనిఖీ చేసుకుని టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు.

# వెండి కొంటున్నారా? జాగ్రత్త! ప్రతి ముగ్గురిలో ఒకరు మోసపోతున్నారట సర్వేలో షాకింగ్ నిజాలు..!




వెండి కొనేటప్పుడు కేవలం దాని మెరుపును చూసి మోసపోకండి. మీరు కష్టపడి సంపాదించిన డబ్బుకు సరైన విలువ దక్కాలంటే, తప్పనిసరిగా దీ×ూ హాల్‌మార్క్, HUID కోడ్ ఉన్న వెండిని మాత్రమే కొనుగోలు చేయండి. సెప్టెంబర్ 1, 2025 తర్వాత హాల్‌మార్క్.. వెండి ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇటీవల జరిపిన ఒక సర్వేలో వెండి నాణ్యతకు సంబంధించి షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. సర్వేలో తేలిన సంచలన విషయాలు చూస్తే.. గడిచిన 5 ఏళ్లలో వెండి కొనుగోలు చేసిన వారిపై నిర్వహించిన సర్వే ప్రకారం.. 31% మంది వినియోగదారులు తాము కొన్న వెండిలో స్వచ్ఛత (Purity) లేదని, నాణ్యత విషయంలో మోసపోయామని అంగీకరించారు. 93% మంది బంగారం తరహాలోనే వెండికి కూడా హాల్‌మార్కింగ్ (Hallmarking) తప్పనిసరి చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే కేవలం 2% మంది మాత్రమే హాల్‌మార్కింగ్ అవసరం లేదని అభిప్రాయపడ్డారు.

**2026 నాటికి భారీగా పెరగనున్న ధరలు:**

పెట్టుబడి దృష్ట్యా కూడా వెండికి ఆదరణ పెరుగుతోంది. మార్కెట్ విశ్లేషకుల అంచనా ప్రకారం.. ధరల అంచనా 2026 నాటికి కిలో వెండి ధర రూ.1.7 లక్షల నుండి రూ.1.9 లక్షల మధ్య ఉండవచ్చు. ధరలు ఇంతలా పెరుగుతున్న సమయంలో కఠినమైన నిబంధనలు లేకపోతే సామాన్య వినియోగదారులు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**వెండి స్వచ్ఛతను గుర్తించడం ఎలా?**

వినియోగదారుల రక్షణ కోసం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (దీ×ూ) వెండి స్వచ్ఛతను బట్టి 7 గ్రేడ్‌లను ఖరారు చేసింది:

గ్రేడ్లు: 800, 835, 900, 925, 958, 970, 990, మరియు 999. ప్రతి హాల్‌మార్క్ ఆభరణంపై ఈ మూడు గుర్తులు ఉండాలి:

BIS లోగో:

స్వచ్ఛతా గ్రేడ్ (ఉదాహరణకు 925)

HUID కోడ్ (ఆరు అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్య)

ప్రభుత్వ చర్యలు BIS కేర్ యాప్:

సెప్టెంబర్ 1, 2025 తర్వాత హాల్‌మార్క్ చేసిన వెండి ఉత్పత్తుల వివరాలను మీ ఫోన్ ద్వారానే తనిఖీ చేసుకోవచ్చు. దీ×ూ ఋతీవ యాప్ ద్వారా HUID కోడ్‌ను ఎంటర్ చేసి వెండి స్వచ్ఛతను ధృవీకరించుకోవచ్చు. 2026 నాటికి దేశవ్యాప్తంగా 110 జిల్లాల్లో సుమారు 300కు పైగా కొత్త హాల్‌మార్కింగ్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. వెండి కొనేటప్పుడు కేవలం దాని మెరుపును చూసి మోసపోకండి. మీరు కష్టపడి సంపాదించిన డబ్బుకు సరైన విలువ దక్కాలంటే, తప్పనిసరిగా హాల్‌మార్క్, HUID కోడ్ ఉన్న వెండిని మాత్రమే కొనుగోలు చేయండి.గమనిక: పైన పేర్కొన్న సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు ఆర్థిక నిపుణులను సంప్రదించడం శ్రేయస్కరం.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com